


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు 9


### ఎన్ఎఫ్‌సి వారు నిర్మించే
## ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆపాలి

**- ఈటల ఎంపికి ఎమ్మెల్యే బండారి వినతి**



ఉప్పల్, మేజర్‌న్యూస్ : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ, మల్లాపూర్ గ్రామం సర్వే నెం 43, 44, 45 లోని స్థలానికి సంబంధించి ఎన్ఎఫ్‌సి కంపెనీ వారు గతంలో వారు నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి, టిఎస్ఐఐసి మౌలాలికీ సంబంధించిన మల్లాపూర్ గ్రామా సర్వే నెం 43, 44, 45 లో ఖాళీ స్థలములో కొత్తగా ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఇట్టి ప్రహరీ నిర్మాణపు పనులను నిలువరించి, అట్టి టిఎస్ఐఐసి ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక అవసరాల కొరకు స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సంస్థ న్ఎఫ్‌సి కంపెనీ డిప్యూటీ జిఎం శ్రీధర్‌రావు,కుషాయిగూడ ఏసిపి వెంకటరెడ్డితో సదారు స్థల విషయమై చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. నెహ్రూ నగర్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఎన్ఎఫ్‌సీ వారు అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడను ఆపాలని అందరినీ కలిసి సమస్యను వివరించారు. ఇట్టి విషయంలో ఎంపీ సానుకూలంగా స్పందించి సహకరిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయి జేన్ శేఖర్, నెహ్రూ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఎం.జి.బి.ఎస్. మెట్రో స్టేషన్‌లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని
## ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోనే పాస్ పోర్ట్ జారీలో తెలంగాణ రాష్ట్రం ఐదో స్థానంలో నిలువడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎం.జి.బి.ఎస్.మెట్రో స్టేషన్‌లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని ఎం.పి.లు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్‌కుమార్ యాదవ్,,ఏమ్మెల్సీ రియాజుల్ హాసన్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిలతోకల్సి రాష్ట్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు
# సర్వ సన్నద్ధంగా ఉండాలి

**నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ఆదేశం**






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు. మంగళవారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారులతో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు. మిగతా 2లో




# విద్యార్థులకు గుణాత్మకమైన విద్యా బోధనను అందించేందుకు పాటుపడాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతుల కల్పనకు శ్రీకారం-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: విద్యా వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తెచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం అబిడ్స్‌లోని స్టాన్లీ కాలేజీలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం-2025 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి రాష్ట్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు బ్రహ్మ-గురు విష్ణు-గురుదేవో మహేశ్వరుని జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థికి గుణాత్మకమైన విద్య బోధనను అందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు. సెప్టెంబరు,5వ తేదిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవంను జరుపుకుంటామని, ఆరోజు రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాలు ఉన్నందున హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను మంగళవారం జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో 108 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకుంటున్న వారందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు,అభినందనలు తెలియజేస్తున్నట్లు,ఈ పురస్కారం నిరంతర శ్రమకి, అంకిత భావానకి దక్కిన గుర్తింపు మాత్రమేఅని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకంలోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఆయన కొనియాడారు. విద్యార్థులే దేశ సందపిఅని, తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉన్నందున మీరు నాటే జ్ఞాన బీజాలే రేపటి సమాజానికి ఫలాలను ఇచ్చే మహా వృక్షాలుగా విద్యార్థులు ఏదురుతారన్నారు. హైదరాబాద్ నగరం ఐ.టి.,ఫార్మా రంగానికే కాదని, విద్య రంగారంగానికికూడా రాజధానిగా భాసిల్లుతుందన్నారు. జిల్లాలో అక్షర శాతం 83కి పైగా ఉండడం మనందరికి గర్వకారణమని, జిల్లాలో 2300కుపైగా పాఠశాలలు ఉన్నాయని,వాటిలో 690 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు లక్ష మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే ప్రభుత్వ ప్రాఠశాలల రూపురేఖలను మార్చేందుకు కంకణం కట్టుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం కింద పాఠశాల మరమ్మతు పనులు చేపట్టడం,డిజిటల్ తరగతి గదులు, ఏ.ఐ. పాఠాలు,యంగ్ ఇండియా ప్రభుత్వ పాఠశాలలువంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు,ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు,బుక్స్,ఉపాధ్యాయ నియామకాలు,ప్రమోషన్లు అన్ని రకాల మౌళిక వసతుల కల్పనను కల్పిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ మొదటి గురువు,తల్లిదండ్రులు,తర్వాత ఉపాధ్యాయులేనని,విద్యారంగంలో ప్రభుత్వం సమూల మార్పులు తేవటం జరిగిందని, మౌళిక వసతులను కల్పించడంతోపాటు నాణ్యమైన విద్య బోధనను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు ఏ.ఐ.పై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందని, జిల్లాను ఉత్తీర్ణత శాతంలో ముందు ఉంచాలని, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలను తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏంపికైన 108 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు, మెమోంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, నాంపల్లి జోన్ డిప్యూటీ ఏద్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,జోన్ డిప్యూటీ ఐ.ఓస్ డా. జి. విశ్వనాథం గుప్తా,ఉత్తమ ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జిల్లాలో వర్షాలు అధికంగా పడుతున్నందున ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం గోల్కొండ ఏరియా ఆసుపత్రిని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహినుద్దీన్‌తోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఔట్ పేషంట్ బిల్డింగ్ నిర్మాణానికి నిధులు కేటాయించడంతో టెండర్ ప్రక్రియ తదితర అంశాలపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఒ.పి.,ప్రసూతి,మందుల నిల్వలు,సీజనల్ వ్యాధులపై వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ,ఆసుపత్రి భవనంలోనే ఉన్న యు.పి.హెచ్.సి. సెంటర్‌ను మార్చే అంశంపై కలెక్టర్ ఏమ్మెల్యేలకు సూపరింటెండెంట్‌కు వివరించారు. యు.పి.హెచ్.సి. ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలని గోల్కొండ తహసిల్దార్ దండు అహల్యను ఆదేశించారు. అనంతరం సెకండ్ ల్యాన్సర్‌లోని రిసాలబజార్‌లోగల జి.జి.హెస్.ఎస్. పాఠశాలను పరిశీలించి, ఇటీవల కురిసిన వర్షాలతో పడిపోయిన కాంపౌండ్ వాల్‌ను ఏమ్మెల్యేతోకల్సి సందర్శించారు. అనంతరం అక్కడినుంచి బి.జె.ఆర్.ప్రభుత్వ జూనియర్,డిగ్రీ మహిళా కళాశాలను సందర్శించి, విద్యార్థుల సంఖ్య, అందుతున్న సదుపాయాలు,విద్యా బోధన తీరు, ఉత్తీర్ణత శాతం తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ కళాశాలను పాత పోలీస్ క్వార్టర్స్‌లో నిర్మించుటకు పోలీసు అధికారులతో మాట్లాడి స్థలాన్ని అందజేయాలని ఏమ్మెల్యే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్, డి.ఎం. అండ్ హెచ్.ఓ. వెంకటి, గోల్కొండ తహసిల్దార్ దండు అహల్య, కళాశాల ప్రిన్సిపాల్ టి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.జి.బి.ఎస్. మెట్రో స్టేషన్‌లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

***మొదటిపేజీ తరువాయి...*** దేశంలోనే మొదటి మెట్రో ప్రారంభమైన మొదటి పాస్ పోర్ట్ కేంద్రం ఎం.జి.బి.ఎస్. పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించుకుంటున్నందుకు శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు పాస్‌పోర్ట్ కేంద్రాలు ఉన్నావని, వాటిలో బేగంపేట ప్రధాన పాస్ పోర్ట్ కేంద్రంగా నిలిచిందని, ఎం.జి.బి.ఎస్.,టోలిచౌకీ,,నిజామాబాద్,కరీంనగర్‌లలో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో రోజుకు 4,500 పాస్‌పోర్ట్‌లు ఇచ్చే సామర్థ్యం ఉందని, 750నుంచి 1200 స్లాట్స్ సామర్థ్యం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఆధార్ కార్డ్ మాదిరిగానే ప్రతి ఒక్కరు పాస్‌పోర్ట్ తీసుకోవాలని,గతంలో గల్ఫ్ దేశాలకు కార్మికుల మాదిరిగా విదేశాలకు వెళ్లేదని,ఇప్పుడు విద్యా,ఉపాధి అవకాశాల నిమిత్తం విదేశాలకు వెళ్ళుతున్నారని ఆయన గుర్తుచేశారు. ఎం.జి.బి.ఎసలో పాస్‌పోర్ట్ కేంద్రం అందరికి ఎంతో ఉపయోగపడుతుందని,ఇక్కడనే మెట్రో,బస్ స్టేషన్ ద్వారా వివిధ జిల్లాలనలుంచి ఇక్కడికివచ్చి పాస్ పోర్ట్‌ను తీసుకుపోవడానికి ఎంతో ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్‌లో పోలీసులు వేగవంతంగా చేపట్టాలని, మనం అప్లయ్ చేసుకోగానే వెంటనే వెరిఫికేషన్ పూర్తి చేసుకుని పాస్‌పోర్ట్ వచ్చేలా తగిన చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు. ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు ప్రసంగిస్తూ హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో పాస్ పోర్ట్ సేవా కేంద్రంను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. బేగంపేటలో 1976లో పాస్ పోర్ట్ కార్యాలయం ఉండడంతో కొంత ఇబ్బందులు కలిగేవని,హైదరాబాద్ మహానగరం పాస్ పోర్ట్‌లను జారీ చేయడంలో దేశంలోనే ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరి కె.జి. శ్రీనివాస్, ఆర్.పి.ఓ.జె. స్నేహజారెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,డి.పి.ఓ. శ్రీనివాసరావుతోపాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు

# సర్వ సన్నద్ధంగా ఉండాలి

***మొదటిపేజీ తరువాయి...*** మ్యాన్ పవర్, ఈవీఎం, వీవీ ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబులిటీ మ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ, మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతను సంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను మ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం ఈవీఎం , వివిపిఏటి లను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.

స్వీప్ (%బాఎజుజ్బా%) కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధతను తెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ బోర?డే, రవి కిరణ్, అదనపు కమిషనర్లు అలివేలు మంగతాయారు, కె.వేణు గోపాల్, గీతా రాధిక, విజిలెన్స్ ఏ.ఎస్.పి సుదర్శన్, సి.వి.ఓ డాక్టర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్. ఎం. దశరథం తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : రాధాకృష్ణ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. బీజేపీ సేవా పక్షం 2025లో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ కార్యశాల హుడా కాలనీలో సమావేశం నిర్వహించారు. హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో బీజేపీ సేవా పక్షం కార్యశాల జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం కార్యక్రమాన్ని డివిజన్ స్థాయిలో నిర్వహించాలన్నారు. హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణ భారతదేశంలో విలీనం అయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ సేవా పక్షం డివిజన్ కన్వీనర్ అజిత్ సేనాపతి , డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రావు , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీత సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ నాయకుడు సత్యనారాయణ రాజు , బిజెపి జిల్లా ఐటీ సెల్ కో కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి , బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పృథ్వీ కాంత్ గౌడ్ , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు రాజు ముదిరాజ్ , జగదీశ్వర్ గౌడ్ , మహిళా నాయకురాలు పార్వతి , నిర్మలా , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , శివ ముదిరాజ్ , డివిజన్ బిజెపి నాయకులు పీ శ్రీనివాస్ , నరసింహ యాదవ్, శ్రీకాంత్ , రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్, బాలరాజు, ఆకాష్ గౌడ్, లక్ష్మణ్ , బీజేవైఎం నాయకులు మహేష్ గౌడ్ , రామకృష్ణ , ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వం సంస్థ ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తు కు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డి అన్నారం -10 వ ఆయుర్వేద దినోత్సవం 23 సెప్టెంబర్, వేడుకలను పురస్కరించుకుని మంగళ వారం రెవెన్యూ బోర్డ్ కాలనీ నివాసితుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. రోజువారీ జీవితంలో ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యత సమతుల్య పోషకాహారం గురించి ప్రజలకు అవగాహన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎన్ఐఐఎంహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్ఛార్జ్) డాక్టర్ జి. పి. ప్రసాద్ మార్గనిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు ఎటువంటి ఆహారాలు తీసుకోవాలి ఎటువంటి వాటిని తీసుకోకూడదు. వాటి గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రకృతి పరీక్షా కార్యక్రమంలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజల అడిగిన సందేహాలకు సమాధానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో, అసిస్టెంట్ డైరెక్టర్ (ఆయుర్వేదం) డాక్టర్ సుబోస్ "పోషణ్ మాహ" లో భాగంగా ప్రతి ఒక్కరూ సరియైన పోషకా హారం తీసుకోవడం వలన సంపన్నమైన ఆరోగ్య భారతదేశ కాగలదని కాలనీవాసులకు తెలిపారు. సీనియర్ సిటిజన్లకు వృద్ధాప్యంలో ఎటువంటి ఆహారాలు తీసుకోవాలని వాటిపై సమగ్ర సమాచారం అందజేశారు. డాక్టర్ సంతోష్ మానే ఆయుర్వేద దినోత్సవం యొక్క చరిత్రను, సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ తపస్వి కాలనీవాసులకు రోగనిరోధక శక్తిని పెంచే "అశ్వగంధా" మాత్రలను పంపిణీ చేశారు. చివరగా రుతు చర్య, మధుమేహము, స్మృతి భ్రంశము, ఆహార సేవన, దినచర్య ఆయుర్వేద కరపత్రములను బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కాలనీ అధ్యక్షుడు హనుమారెడ్డి, అచ్యుత రామయ్య మరియు కాలనీవాసులకు సంస్థకు చెందిన శ్రీ కె. శ్రీనివాసరావు -లైబ్రేరియన్ కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఈ నెల 23న జరిగే ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు.

### నేటి తరానికి సంప్రదాయ దుస్తుల షాపింగ్ అనుభవాన్ని అందిస్తున్నాం



అమీర్ పేట, మేజర్ న్యూస్: కళాధర్ కేవలం చీరల బ్రాండ్ మాత్రమే కాదు. తరతరాలుగా వస్తున్న నేత సంప్రదాయాన్ని కాపాడుతూ, దానికి నేటి తరం అభిరుచులకు అనుగుణంగా కొత్త రూపు ఇవ్వాలనే ఉద్దేశంతో కళాధర్ మొదలైందని నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ నాణ్యత, ప్రామాణికతతో నేటి తరానికి సరిపోయేలా సంప్రదాయ దుస్తుల షాపింగ్ అనుభవాన్ని కస్టమర్లకు కొత్తగా అందిస్తున్నామన్నారు. వినియోగదారులు నిజమైన, ప్రామాణికమైన వస్త్రాలను ధరించడంలో ఉన్న ఆనందాన్ని అనుభూతి చెందేలా చేయడం మా లక్ష్యం. ఒక రకంగా చెప్పాలంటే, కళాధర్ కేవలం ఒక బ్రాండ్ కాదుఇది ఒక వారసత్వం కొనసాగింపు. రాకెట్ చీరలు మార్కెట్లోకి వచ్చాయి. ఇవి 20 సెకన్లలోపు కట్టుకునేలా రూపొందాయి. సంప్రదాయ చీరల అందాన్ని, హుందాతనాన్ని అలాగే ఉంచుతూ, ఆధునిక మహిళలకు సరిపోయేలా సౌలభ్యాన్ని జోడించారు.'ఎక్కువ మంది ప్రజలు కళాధర్ను వ్యక్తిగతంగా అనుభూతి చెందేలా కోరుకుంటున్నారు. అదే సమయంలో, వారి ఆన్లైన్ వేదికను మరింత బలోపేతం చేసి, సులభతరం చేయాలనుకుంటున్నారు. చేనేత వారసత్వాన్ని సజీవంగా ఉంచడం, నేత కార్మికులకు మద్దతు ఇవ్వడం, వినియోగదారులకు ఆకర్షణీయమైన వస్త్రాలను అందించడం. కళాధర్ ఎల్లప్పుడూ ప్రామాణికత, అనుభవం, పరిణామం కోసం కళాధర్ నిలబడుతుంది.

# మల్కాజిగిరిలోని దేవాలయాలకు నిధులు కేటాయించాలి

## -మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన పలు దేవాలయా లకు నిధులు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో చేనేతకళలు ప్రధానమైనవి

**తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**



సోమాజిగూడ /మేజర్ న్యూస్: భారతీయ సంస్కృతిలో చేనేతకళలు ప్రధానమైనవని, కళాత్మక నైపుణ్యానికి, నాణ్యమైన పట్టు ఉత్పత్తులకు వేదికగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె నగర సోషలైట్, ఎంటర్ప్రినుర్ శైలజ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. తెలంగాణా చేనేతకారులకు పొదుపు, భీమాతో పాటు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ను చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో నాణ్యమైన పట్టు. కాటన్ వస్త్రాలు లభిస్తాయని, దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందింస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ ప్రశంశించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని, దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాల్స్లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమర్ తెలిపారు. రానున్న దసరా, దీపావళి శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నానాయణపేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన, అరుదైన చీరలను స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 23వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఇంద్ర గుమ్మళ్ళ, ఇండియా సిల్క్ గ్యాలరీ సిబ్బంది పాల్గొన్నారు.

### త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకున్న త్రాగు నీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన, ఖైరతా బాద్ లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదన లపై త్వరిత హగతిన ఆమోదం ఇవ్వాలని కోరార గౌతంనగర్ డివిజన్లో 5 ఎం ఎల్ డీ వాటర్ రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభిం చాలని కోరారు. మల్కాజిగిరి, సికింద్రాబాద్ జోన్ లలో క్యాన్ నెంబర్ల సమస్యను తక్షణ మే పరిష్కరించాలన్నారు. మచ్చబొల్లారం డివిజన్లోని ఏడు కాలనీల ట్రంక్ మెయిన్ సమస్యను పూర్తిచేయడానికి చర్యలు తీసు కోవాలని కోరారు. అలాగే, కౌకూర్ జనప్రియ ఆర్కేడ్ ప్రాంతంలో త్రాగునీటి బిల్లుల సమ స్య పరిష్కారానికి ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోవడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో సహకరించిన అందరికీ సెల్యూట్

**బదిలీ అయిన నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు . చంద్రశేఖర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సాధారణ బదిలీల్లో భాగంగా నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు .చంద్రశేఖర్ మంగళవారం బదిలీ అయ్యారు. తదుపరి టాస్క్ ఫోర్స్ ఈస్ట్ జోన్ లో విధులు నిర్వహించేందుకు డ్యూటీలో జాయిన్ అవ్వనున్నారు. ఈ స్థానంలో హైదరాబాద్
ఎస్ బి లో విధులు నిర్వహిస్తున్న ఎం సైదేశ్వర్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నారాయణగూడ స్టేషన్లో విధుల నిర్వహణ సంతృప్తికరంగా ఉందని తెలిపారు. తనకు సహకరించిన స్టేషన్ సిబ్బంది, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద, వివిధ కుల సంఘాల, విద్యార్థి సంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో తమ పరిధిని ఎప్పుడు దాటి పనిచేయాల్సిన అవకాశాన్ని స్టేషన్ పరిధిలోని ప్రజలు కల్పించలేదని అభిప్రాయపడ్డారు. అందరి సహకారంతో స్టేషన్ ను వీడి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొత్తవిధులను నిర్వర్తించేందుకు సన్నద్ధం కావడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

I Mohammad Haneef s/o MOHAMMAD YOUSUF UDDIN R/o Rampally MM Dist in my passport no E4626699my father name mentioned MOHAMMAD YOUSUF & my mother name FATIMA BEGUM. I state that Mohammad yousufuddin & mohammad yousuf, Mohammad Fatima & Fatima begum are one and the same.

**IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S. No. 3821 of 2025

Between:
Boggavarapu Venkata Naga Durga Madhuri
...Plaintiff
And
Tahsildar and another
...Defendants

To,
D-1. Tahsildar,
Ameerpet Mandal, Hyderabad
D-2 All concerned

The above suit is filed for declaration of Plaintiff as the legal heir of Late B. Murali Krishna Murthy, Late B. Lalitha and Late B. Raja Manideep. The Hon'ble Court, vide Order dated 15.09.2025, permitted the Plaintiff to take out notices by way of substitute of service. The matter is posted on 15.10.2025. You may enter your appearance either in person or through a counsel on the said date, as otherwise the matter will be decided on merits setting you ex-parte.

//TAKE NOTICE ACCORDINGLY//

Sd/- **I.V. Srikrishna Raya**
**D. Aniketh Reddy**
Advocates
Office: 3rd Floor, Iktara Building, Plot No. 10 and 11, Guttala Begumpet, Kavuri Hills, Madhapur, Hyderabad - 500033.

## మాగంటి గోపీనాథ్ ఆశయ సాధనలో మీకు అండగా నేనుంటాను – ప్రజలతో మాగంటి సునీత



బోరబండ..మేజర్‌న్యూస్.. మీ ప్రియతమ నాయకలు మాగంటి గోపీనాథ్ ఆశయ సాధనలో నా వంతు కృషి చేయాలన్న తలంపుతో మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అంటు ఆయన సతీమణి మాగంటి సునితా గోపీనాథ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. బోరబండ డివిజన్ సైట్ 1, మధురానగర్, రాజ్‌నగర్ తదితర బస్తీలలో మంగళవారం సునిత పర్యటించి స్థానిక ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తు వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం మధురానగర్ కాలనీ అధ్యక్ష్యులు ఆనంద్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సునిత మాట్లాడుతూ గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అలాగే బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్ష్యులుగా మీకు సేవ చేసిన మీ నాయకులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం మీ అందరితో పాటు మా కుటుంబానికి తీరని లోటు. భగవంతుడి నిర్ణయం అని సరిపెట్టుకుంటు ధైర్యంగా ముందుకు సాగాల్సిన సమయం వచ్చింది. ఆయన ఆశయ సాధనలో అండగా ఉండటానికి మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి అంటు విజ్ఞప్తి చేశారు. మీ విజయానికి మేమంతా అండగా ఉంటాము మాగంటి గోపీనాథ్ అందించిన సంక్షేమ ఫలాలను ప్రతీ వక్కరికి గుర్తు చేస్తు బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామని అక్కడ ఉన్న ప్రజలు సునితకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ మోహన్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై ఆయన పర్యటించారు. అనంతరం డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్నఅరువులను, ర్యాంపులను తొలగించి రోడ్డు వెడల్పు కోసం స్థానిక ప్రజలు అధికారులకు, కాంట్రాక్టర్లకు సహకరించాలని సూచించారు.

## మండల విద్యాధికారి సురేష్ పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మండల విద్యాధికారి సురేష్ పదవి విరమణ సందర్భంగా మంగళవారం ఆయనను ప్రశాం త్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మౌలాలి రైల్వే కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన కార్య క్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి మాట్లా డుతూ మల్కాజిగిరి మండల విద్యాధికారి సురేష్ గతంలో మౌలాలి రైల్వే కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడిగా పని చేశారని తెలిపారు. అనంతరం ఆయన, మల్కాజిగిరి మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతి పొంది, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభి వృద్ధికి, పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెర గడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాల లో కనీస సదుపాయాలు మెరుగు పరచటా నికి విశేష కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో డిజిట లైజేషన్ ప్రక్రియ లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ పరి జ్ఞానానికి ఎంతో సహకరించారని చెప్పారు. స్థానికులను సమన్వయం చేసుకొని, ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ సురేష్ దంపతులను మల్కాజిగిరి మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, పాఠశాలల ఆధ్వర్యంలో ఘనంగా శాలువా లతో సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల పూర్వ విద్యార్థి ప్రతాప్ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరిం చారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, బ్రహ్మయ్య, రాము, రామకృష్ణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అణిచివేస్తున్నారు







హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డివిజన్లోని నాయకులు, విమోచన దినోత్సవ కన్వీనర్లతో 17 నుండి 2వ తేదీ వరకు సేవాపక్షం కారేశాల కార్యక్రమం డివిజన్ స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో ఒక మహత్తర ఘట్టం, ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా నిజమైన స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ, సమాజంలో మార్పు తేవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ పక్షం జిల్లా కన్వీనర్ నూకల పద్మా

## ఓజోన్ పొర రక్షణకు కృషి చేయాలి

### -టీజీపీసీబీ సభ్య కార్యదర్శి రవి పిలుపు




సనత్ నగర్,మేజర్ న్యూస్:ప్రపంచ ఓజోన్ దినోత్సవం 2025ను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సనత్ నగర్లోని తమ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించింది.ఈ సంవత్సరం థీమ్ మాంట్రియల్ ప్రోటోకాల్ ద్వారా ఓజోన్‌ను క్షీణింపజేసే రసాయనాలను నిర్మూలించడం,ఓజోన్ పొర రక్షణ గురించి ప్రజలకు తెలియజేయడంగా సంస్థ పేర్కొంది.ఈ సందర్భంగా టీజీపీసీబీ సభ్య కార్యదర్శి రవి మాట్లాడుతూ ఓజోన్ పొర రక్షణకు కృషి చేయాలన్నారు.స్ట్రాటోస్ఫియర్‌లోని ఓజోన్ పొర భూమికి రక్షాకవచంలా పనిచేస్తుందన్నారు.సూర్యుని నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి మనల్ని కాపాడుతుందని వివరించారు.క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోక్లోరోఫ్లోరో కార్బన్లు వంటి రసాయనాల వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని పేర్కొన్నారు.ఫలితంగా చర్మ క్యాన్సర్, కంటి ముత్యంబిందు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు.జోన్ పొరను రక్షించడానికి చెట్లు నాటడం, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను వాడటం,సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించడం వంటి చర్యలు అవసరమన్నారు.పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఓజోన్ క్షీణత, దాని వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఓజోన్ క్షీణత, మాంట్రియల్ ప్రోటోకాల్‌పై పవర్ పాయింట్ ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు,టీజీపీసీబీ శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రసంగించారు.

## సేఫ్ మెట్రో... సేఫ్ సిటీ పేరుతో మహిళల భద్రత పై శ్వేతపత్రం విడుదల




సోమాజిగూడ/మేజర్ న్యూస్: మెట్రో రైలులో మహిళల భద్రతపై ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ వైట్ పేపర్‌ను విడుదల చేసింది. “వుమెన్స్ సేఫ్టీ ఇన్ హైదరాబాద్ మెట్రో ట్రాన్సిట్” పేరుతో విడుదల చేసిన ఈ అధ్యయనం 410 మంది స్పందనలు, ఇంటర్వ్యూలు, మెట్రో రైలు లిమిటెడ్ %ఽ% తెలంగాణ పోలీస్ సూచనల ఆధారంగా జరిగింది.సర్వేలో రాత్రివేళ మహిళలు భద్రతపై ఆందోళన వ్యక్తం చేసినట్టు తేలింది. లైటింగ్ లోపం, సిబ్బంది కొరత, టిబిసేఫ్ యాప్‌పై అవగాహన లేకపోవడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ప్రపంచంలోని 247 మెట్రోలు, భారతదేశంలోని 15 మెట్రోలతో పోల్చిన ఈ అధ్యయనంలో, టోక్యో, లండన్, సింగపూర్ మోడల్స్ ప్రస్తావించబడ్డాయి.సిఫార్సులలో మెరుగైన లైటింగ్, పానిక్ బటన్‌లు, మహిళా సిబ్బంది పెంపు, స్పష్టమైన భద్రతా ప్రోటోకాల్స్, అవగాహన ప్రచారాలు కీలకమని చెప్పారు.హైదరాబాద్ మెట్రో ఎండి ఎన్.వి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ “ఈ అధ్యయనం మహిళల భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తుంది” అన్నారు. మహిళా భద్రతా విభాగం డీజీ శిఖా గోయెల్, %ఖూూ% మాట్లాడుతూ “ప్రతి మహిళ గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ప్రయాణించే హక్కు కలిగినదే” అని ఆయన తెలిపారు.



**స్ఫూర్తి!** ః తెలంగాణ సాయుధ పోరాట యాదిలో తెలంగాణసాహితీ– కే.ఆనందాచారి, , తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం– భూపతి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుముల ప్రభాకరాచారి, సలీమ, సామిడి, వనపట్ల సుబ్బయ్య, అనంతోజు మోహన కృష్ణ,యంవీరమణ,రేఖా, సునిత, ముజాహిదీన్, మిద్దెసురేశ్, దైవాదీనం తదితర కవులు పాల్గొన్నారు. పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామంటూ కవులు ప్రతిజ్ఞ చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బహుల అంతస్తుల సముదాయకు రాకపోకలు సాగించేందుకు పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం గ్రీన్ హిల్స్ రోడ్డులో గల బహుల అంతస్తుల సముదాయలైన రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్, మెరినా స్కై, రేయిన్బో విస్టా పేస్ 1 సంఘాలు సంయుక్తంగా మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి డివిజన్ పరిధిలోని తమ ప్రదాన సమస్య గ్రీన్ హిల్స్ రోడ్డు మార్గంలో పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో దాదాపు 15 వేల మంది నివసిస్తున్న ఈ సముదాయాల నుండి ఇందులో ఉపాదికోసం రోజు వచ్చే 3వేల మందికిపైగా మహిళలు నిత్యం వేల సంఖ్య లో రోడ్డు కు అటువైపు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. రానున్న కాలంలో కొత్తగా రాబోయే సముదాయల ద్వారా వేల సంఖ్యలో నివాసాలు రాబోతున్న తరుణంలో పాదచారులకు ప్రదాన సమస్యకు పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయించి రంగదాముని మార్గం నుండి మాదాపూర్ కు ప్లై ఓవర్ నిర్మాణానికి కూడా ప్రయత్నంచేసి శాశ్వత పరిష్కారం చూపమని బండి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మూడు సముదాయాల సంఘాల సభ్యులు టి.సత్యనారాయణరెడ్డి, ఓంకార్ రెడ్డి, రామారావు, రామ్ తిలక్, సుమంత్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మాధవరం కృష్ణారావు సానుకూలంగా స్పందించి తక్షణమే సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 17 వ తేది తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంగళ వారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లా డుతూ, ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను గత మూడు రోజుల క్రితమే గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్స వం ప్రాధాన్యతను ఆమె వివరించారు. నిజాం రజాకార్ల రాక్షస పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడి తమ ప్రాణాలు అర్పించారని ఆనాటి అమరవీరులకు నేడు ఘనంగా నివాళులు అర్పించటం మనందరి బాధ్యత అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కప్పిపెట్టిన తెలంగాణ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు గొంతెత్తి చాటాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. తెలంగాణ పౌరుషానికి, ఆత్మభిమానానికి ప్రతీకగా నిలిచే విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడమే మన ముందున్న కర్తవ్య మని తెలిపారు. సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం అధికారికంగా నిర్వహి స్తున్న తెలంగాణ విమోచన దినోత్సవంలో వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. సికింద్రాబాద్ లో జరగబోయే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యులు రంజిత్ సింగ్, గౌరవ అతిథిగా కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ తో పాటు ఎంపీలు, ఇతర ప్రముఖులు హజరవుతు న్నారని, వినాయక్ నగర్ డివిజన్ నుంచి ప్రజలు అధిక సంఖ్య లో హజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా 17వ తేది బుధవారం ఉదయం 6.30 గంటలకు వినాయక్ నగర్ చౌరస్తాలో జెండా వందన కార్యక్రమం జరుగుతుందని అనంతరం అక్కడి నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కు తరలి వెళుతున్నామని , ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఉడుత నవీన్, ఓం ప్రకాష్, జగధీష్ చారి, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీల్లో పారదర్శకత లేదు

## బిషప్ భాస్కర్ మూలకాల ఆరోపణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ విడుదల చేసిన తెలంగాణ క్రైస్తవ సలహా కమిటీ అండ్ పాస్టర్స్ వెల్ఫేర్ కమిటీలపై పారదర్శకత లేదని తెలంగాణ బిషప్ ఫెడరేషన్ అండ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం మీడియాకు వెలువడిన ప్రకటనలో.. గత ప్రభుత్వంలో ఉన్నవారినే కమిటీలో నియమించి క్రొత్త ద్రాక్షరసం పోసినట్లు ఉందని తెలంగాణ బిషప్ ఫెడరేషన్ అండ్ క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్ బిషప్ భాస్కర్ మూలకాల విమర్శించారు. పెద్ద చర్చిలను కలిగిన ది పెంటకోస్ట్ , ఐపీసీ., హెబ్రాన్, మెన్నోనైట్ బ్రెథ్రెన్ , లుర్థెరెన్, మెథడిస్ట్ డినామినేషన్, సంస్థలను పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఎంపిక ప్రక్రియ న్యాయ సమ్మతంగా జరగలేదని ఆయన స్పష్టం చేశారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు అంతా రెవెరెండ్‌లు, బిషప్ లు మాత్రమే ఎందుకు అని మండిపడ్డారు. వైద్య, విద్య, వ్యాపారం, సామాజిక సేవ సంస్థల ప్రతినిధులను కమిటీ లో ఎందుకు చేర్చలేదన్నారు. వివాదాస్పద వ్యక్తులను ఎందుకు చేర్చబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా విభజనలను బట్టి ఎంపిక ఎందుకు చేయలేదు. ఈ కమిటీ అసలు ఉద్దేశ్యం ఏమిటి? కమ్యూనిటీని నిజంగా ముందుకు తీసుకెళ్లేందుకు గానా, లేక కొన్ని వ్యక్తుల రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసమా? అని ప్రశ్నించారు. కొంత మంది రెండు కమిటీలలో ఉన్నారని, ఈ విషయంపై అన్ని క్రిస్టియన్ కౌన్సిల్స్, మేధావులతో సీఎం రేవంత్ రెడ్డి ని కలసి పూర్తి వివరాలు అందచేస్తమన్నారు.

# కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

## గ్రేటర్ కమిషనర్ కర్ణన్‌కు, కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి పరిధిలోని వివిధ కాలనీలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. మంగళవారం ఆమె జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలాలి డివి జన్ పరిధిలోని షఫీ నగర్, సంతోషిమానగ ర్, డి మార్ట్ ఆపోజిట్, జేబీఎస్ స్కూల్ రోడ్డు, శివానందనగర్, సుధానగర్, రాక్ హిల్స్ కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి

నిధులు ఇవ్వాలని కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని త్వరలో ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## బేగంపేట విమానాశ్రయంకు విచ్చేసిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఘన స్వాగతం పలికిన పలువురు ఎం.పి.లు తదితరులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంపేట విమానాశ్రయానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం విచ్చేసిన సందర్భంగా విమానాశ్రయంలో పలువురు ఎం.పి.లు ఈటెల రాజేందర్,కొండా విశ్వేశ్వర్‌రావు, రఘునందన్ రావు,కె. లక్ష్మణ్,డి.కె. అరుణ,బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు,,డిఫెన్స్ బ్రిగేడియర్ ఎస్. రాజీవ్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్‌లు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 28న తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలుగు ఫిలిం ఫెడరేషన్‌కి అనుబంధంగా ఉన్న 24 సంఘాలలో ఒకటైన తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ (బి-2193) కార్యవర్గ ఎన్నికలు (2025%-%2027, రెండు సంవత్సరాల కాలానికి) ఈ నెల 28వ తేదీ ఆదివారం నాడు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ హాల్ లో జరగనున్నాయి. ఈ ఎన్నికలు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించబడతాయి. ఇందులో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి వంటి మూడు పదవులకు ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల అధికారి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సఖ్యతా భావంతో జరగడానికి యూనియన్ సభ్యులంతా సహకరించాలని కోరారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యాత పాటించాలి

## సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలనలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటిస్తు చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు వినియోగంలో ఉండే విధంగా నిర్మించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ సిద్దార్ద స్కూల్ నుంచి డిపిఎస్ స్కూల్ వరకు జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కార్పోరేటర్ లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత పాటిస్తు లెవెల్స్ సరి చూసుకుంటూ పనులు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్‌రావు, విష్ణువర్దన్‌రెడ్డి, కాంతారావు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

▶▶ మానవాళి మనుగడ కోసం యజ్ఞ మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి ▶▶ అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసెప్టెంబర్ 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని విశ్వ కర్మలంతా ఘనంగా నిర్వహిం చుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విశ్వ కర్మలకు యజ్ఞ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వ సృష్టి కర్త విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. ఐదు వర్గాలుగా ఉన్న విశ్వకర్మలు రుగ్వేదము, యుజుర్వేదము, సామవేదము, అధర్వన వేదము, ప్రణవవేదము పారాయణం చేస్తు సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని ఆచరిస్తూ మానవాళి మనుగడకు, సమాజానికి ఎనలేని సేవలందిస్తూ విశ్వబ్రాహ్మణులుగా ప్రసిద్ధి చెందుతున్న విశ్వకర్మలు ఈ విశ్వకర్మ భగవానుని యజ్ఞము ప్రతి సంవత్సరం నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందన్నారు. అందులో భాగంగా మానవాళి మనుగడ కోసం జరిగే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జగన్నాదం కోరారు.

# ఎస్.ఎన్.డి.పి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి కర్ణన్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపడుతున్నఇంజనీరింగ్ ప్రాజెక్ట్ లు, ఎస్.ఎన్.డి.పి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కమిషనర్ ఆర్ వి కర్ణన్ నగరంలోని అన్ని జోన్లలో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, ఎస్.ఎన్.డి.పి పనుల పై జోనల్ కమిషనర్ లు , ప్రాజెక్ట్స్ ఇంజనీర్ లు, ప్లానింగ్ , భూ సేకరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్ కు వివరించారు.క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, సవాళ్లు, పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్ట్ ల పూర్తికి నిధుల కొరత లేదన్నారు. యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.హెచ్ సిటీ కింద చేపడుతున్నపనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. సమావేశంలో జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి , బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ జోతిర్మయి (ఎస్.ఎన్.డి.పి, లేక్స్), చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ప్రత్యేక ఉప కలెక్టర్ రాములు నాయక్, ఎస్.ఈ, ఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై ముస్లిం పర్సనల్‌లా బోర్డు నిరాశ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసింది, వక్ఫ్ (సవరణ) చట్టం 2025పై అసంపూర్ణంగా, నిరాశాజనకంగా ఉందని అభివర్ణించింది. ఈ మధ్యంతర తీర్పు పాక్షిక ఉపశమనం కల్పించినప్పటికీ, మొత్తం చట్టాన్ని రద్దు చేయాలని బోర్డు డిమాండ్ చేసింది.బోర్డు అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్. క్యూ. ఆర్. ఇలియాస్ మాట్లాడుతూ, అత్యున్నత న్యాయస్థానం కొన్ని సవరణలపై స్టే విధించినప్పటికీ, ముస్లిం సమాజం, ముస్లిం పర్సనల్ లా బోర్డు, న్యాయం కోరుతున్న పౌరులు రాజ్యాంగంలోని ప్రాథమిక నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్ని క్లాజులపై స్టే విధించాలని ఆశించారని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను అంతిమ తీర్పు వచ్చే వరకు మార్చడం లేదా తొలగించడం చేయరాదని కోర్టు స్పష్టం చేసింది. ఒక ప్రభుత్వ అధికారి నివేదిక వక్ఫ్ యాజమాన్యాన్ని ధ్రువీకరించాలని పేర్కొన్న నిబంధనపై స్టే విధించింది. ఎందుకంటే కార్యనిర్వాహక అధికారులు పౌరుల ఆస్తి హక్కులను నిర్ణయించలేరని కోర్టు వ్యాఖ్యానించిందనీ అన్నారు. సెప్టెంబర్ 1, 2025న ప్రారంభమైన 'సేవ్ వక్ఫ్' ప్రచారం రెండో దశలో ధర్నాలు, ప్రదర్శనలు, వక్ఫ్ మార్చ్‌లు, వినతిపత్రాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, మీడియా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. నిరసనలు నవంబర్ 16 న ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో భారీ ర్యాలీతో ముగుస్తాయని ఆయన తెలిపారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం



చందానగర్,మేజర్ న్యూస్ : ఓజోన్ పొర సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా సెప్టెంబరు 16న 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం'గా నిర్వహిస్తారని ఆచార్య %+%. కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం 'ప్రపంచ ఓజోన్ దినోత్సవం'సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య %+%. కిషోర్ కుమార్ (సెంటర్ ఫర్ ఎర్త్, ఎట్ మాస్ ఫియర్ సైన్సెస్, ఓషియన్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ) హాజరై మాట్లాడుతూ సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుండి భూమిని కాపాడేది ఓజోన్ పొర. భూమిపై సకల జీవరాసులకు ప్రాణలను కాపాడుతున్నది కూడా ఓజోన్ పొరే. ఓజోన్ పొర అంటార్కిటికా ప్రాంతంలో దెబ్బతినడాన్ని 1975 సంవత్సరములోనే శాస్త్రజ్ఞులు గుర్తించారు. అది నానాటికి పలుచనవుతూ 1987 నాటికి తీవ్రంగా దెబ్బతినింది. అభివృద్ధి పేరుతో మనుషులు చేసే చర్యల వలన ఉత్పత్తి అవుతున్న ప్రమాదకర వాయువులు, రసాయనాలు మరియు పకృతి వనరులు దుర్వినియోగం కూడా ఓజోన్ దెబ్బతినడానికి కారణాలని తెలిపారు.సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత (యూవీ) కిరణాలు భూమిపై నేరుగా పడకుండా ఓజోన్ పొర రక్షణ కల్పిస్తుంది. భూతలం నుంచి 18 నుంచి 50 కి.మీ. వరకు ఉన్న ఆవరణాన్ని స్ట్రాటో ఆవరణం అంటారు. ఇందులో 25 – 40 కి.మీ. మధ్య ఒక దట్టమైన పొర ఉంటుంది. దీన్నే ఓజోన్ పొర అంటారు. ఓజోన్ పొర క్షీణత వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు దీని రక్షణకు చేపట్టిన పరిష్కార మార్గాలను చెప్పడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.ఓజోన్ చాలా అస్థిరంగా ఉండే ప్రతిచర్యాత్మక వాయువు. దీని అణువులో మూడు ఆక్సిజన్ పరమాణువులు ఉంటాయి. ఇది శక్తిమంతమైన ఆక్సిడెంట్. దీన్ని %ూ%3 తో సూచిస్తారు. స్ట్రాటో ఆవరణంలో సూర్యుడి నుంచి వచ్చే యూవీ రేడియోధార్మికత అనేది మాలిక్యులర్ ఆక్సిజన్‌తో చర్య జరిపినప్పుడు ఓజోన్ సహజసిద్ధంగా ఏర్పడుతుంది. అక్కడే అది రక్షణ కవచంలా ఉంటుంది. సాధ్యమైనంత మేరకు వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలి. వీలైనంతవరకు సేంద్రియ ఉత్పత్తులనే వాడాలి. మనం నిత్యం వాడే వస్తువులలో పర్యావరణ హిత వస్తువులనే కొనుగోలు చేయాలి. %ూ. జ% ల వాడకాన్ని తగ్గించాలి. అలాగే %ఎ.జ.ఖీ.జ.ూ, జ. ఖీ. జ. ూ% కు బదులు హైడ్రో కార్బనుతో తయారైనవై వాడాలి. సేంద్రియ ఎరువులనే ఉపయోగించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించి జనపనార లేదా పత్తితో తయారుచేసే సంచులను వాడాలి. %=== (=వఒబఎవ, =వఎఎశ్రీవ, =వ బంవ%)ను అమలుచేయాలి. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టి ఓజోనును రక్షించినచో అది మనలను రక్షిస్తుంది. ఇది మన అందరి సామాజిక బాధ్యత. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే ఈవిధమైన కార్యక్రమాలు విజయవంతం అవుతాయి" అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరిచేతా ఓజోన్ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మజ, వీరేశం, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తదుపరి శిబిరం తెలంగాణలో..



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జైపూర్‌లో జాతీయ బాలల సమైక్యతా శిబిరం మంగళవారం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ జాతీయ ఛైర్మన్ జీవీ హరి, తెలంగాణ ఛైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి, రాష్ట్ర సమన్వయ ఇన్‌ఛార్జ్ జెబిఎం తెలంగాణ జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌లకు జైపూర్‌లో జెండాను అందజేసి, తదుపరి శిబిరం తెలంగాణలో నిర్వహించబడుతుందని ప్రకటించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ జాతీయ ఛైర్మన్ జీవీ హరి మాట్లాడుతూ మేము మా తదుపరి శిబిరాన్ని తెలంగాణలో నిర్వహించడానికి సంతోషిస్తున్నామని, ఈ శిబిరాన్ని ఘన విజయం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జీవీ హరి జీ, జాతీయ కమిటీ జెబిఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న ప్రజా పాలన, సమైక్య పాఠశాలలు, యంగ్ ఇండియా నైపుణ్య అభివృద్ధి విధానాన్ని ప్రదర్శించడానికి కూడా సహాయపడుతుందని అన్నారు. జవహర్ బాల్ మంచ్ అనేది అఖిల భారత కాంగ్రెస్ కమిటీ యొక్క యువ విభాగం, ఇది ఐదు సంవత్సరాలకు చేరుకోనుందని తెలిపారు. రాహుల్ గాంధీ యొక్క ఈ ఆలోచన, వారిని రూపొందించడంలో అపారమైన కృషి ఉందన్నారు.

# అక్రమ నిర్మాణాల సీజ్...

### శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రెండు భవనాలను సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన రెండు అక్రమ నిర్మాణాలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ, సీ బ్లాక్ లలో కొనసాగుతున్న సదరు అక్రమ నిర్మాణాలను డీసీ ప్రశాంతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలన్నారు.

## ఉపాధ్యాయనేత మందడి నర్సింహారెడ్డి పదవీ విరమణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మందడి నర్సింహారెడ్డి (ప్రభుత్వ పాఠశాల,స్కూల్ అసిస్టెంట్ నల్లకుంట)పదవీ విరమణ కార్యక్రమం బాగ్‌లింగంపల్లి వీఎస్‌టీ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. నగరంలోని అన్ని మండలాల నుండి, ఇతర జిల్లాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు మందడి చేసిన కృషిని అభినందించారు ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్. బీఆర్ఎస్ నేత ముఠాజయసింహ మాట్లాడుతూ మందడి నర్సింహారెడ్డి(నర్సన్న)ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకత్వ లక్షణాలు ఉన్న నర్సన్న బీఆర్ఎస్‌పార్టీలోకి వచ్చి ప్రజాసేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చామర్తి వాణీశ్వరశాస్త్రి, అంజయ్య, రవీందర్, సదానంద్‌గౌడ్, సుధాకర్, జగదీశ్, భీంరెడ్డి, శ్యాం, మల్లన్న, గుప్త, ఇఫ్తికర్, బుచ్చిరెడ్డి,సుమన్, సదానంద్‌గౌడ్, గజేందర్, అశ్విని(పదోతరగతి విద్యార్థిని), మైత్రి–తదితర ఉపాధ్యాయ సంఘం నేతలు, కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నర్సన్నకు ఘనసత్కారం చేసి భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు!

# గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డిపోలో విషాదం నెలకొంది. గుండెపోటుతో ఓ కండక్టర్ ప్రాణాలు కోల్పోయాడు. కండక్టర్ మృతి పట్ల తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పందరి అనే వ్యక్తి మియాపూర్ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం ఉదయం డ్యూటీకి వచ్చిన పందరి.. వాష్‌రూమ్‌కు వెళ్లాడు. అక్కడే కుప్పకూలిపోయాడు. పందరిని గమనించిన తోటి ఉద్యోగులు.. ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో కండక్టర్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో డిపోలో విషాదఛాయలు అలుముకున్నాయి.పొద్దున్నే డ్యూటీకి వచ్చిన పందరి.. తమతో మాట్లాడి వాష్‌రూమ్‌కు వెళ్తొస్తా అని చెప్పిన కొద్ది నిమిషాలకే విగతజీవిగా మారడంతో తోటి ఉద్యోగులు షాక్ అయ్యారు. యువకుడైన పందరి కళ్ళముందే మృత్యువాత పడటం చూసి సీనియర్ ఉద్యోగులు కన్నీరు పెట్టుకున్నారు.

# కాలి నరం ద్వారా 600గ్రాముల బరువుగల చిన్నారికి గుండె చికిత్స

## ▶▶ శస్త్రచికిత్స అవసరం లేకుండా నయం చేసిన కిమ్స్ గుండెవైద్యులు ▶▶ కంటికి రెప్పలా కాపాడిన ఎన్ఐసియు బృందం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఏడు నెలలకే.. అంటే నెలలు నిండకముందే పుట్టిన ఒక శిశువుకు గుండెకు సంబంధించిన సమస్య వచ్చింది. అతడికి గచ్చిబౌలి కిమ్స్ వైద్యులు అత్యాధునిక పద్ధతిలో, శస్త్రచికిత్స అవసరం లేకుండా నయం చేసి ప్రాణం పోశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ నియోనాటాజిస్ట్ డా. భవాని దీప్తి కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుదీప్ వర్మ తెలిపారు. నగరంలోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన దంపతులకు నెలలు నిండకముందే ఏడు నెలలకే ఒక బాబు పుట్టాడు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో 97 రోజుల పాటు బాబును ఎన్ఐసియూ లో ఉంచాల్సి వచ్చింది. ఈ సమయంలో ఊపిరితిత్తుల నుండి రక్తం రావడం గుండె సంబంధిచిన పీడిఏ సమస్య వల్ల వెంటి లేటర్ అవసరం పడింది. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పుడు ఊపిరితిత్తులకు, మిగిలిన శరీరానికి, రక్త సరఫరా చేసే రక్తనాళాలకు మధ్య ఒక గొట్టం లాంటిది ఉంటుంది. పుట్టిన 7 నుంచి 10 రోజుల్లో అది మూసుకుపోతుంది. కానీ, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు అది మూసుకోవడం కష్టం అవుతుంది. దీనినే పీడిఏ అంటారు.

ఈ సమస్య వల్ల ఊపిరితిత్తులకు రక్తం ఎక్కువగా వెళ్లి ఒత్తిడి పెరుగుతుంది. గుండె పనితీరు దెబ్బతింటుంది. నెలలు నిండని శిశువుల్లో 80% మందికి ఈ తరహా సమస్య ఉంటుంది.అప్పుడు ఊపిరితిత్తులు పనిచేయకపోవడం, గుండె కూడా దెబ్బతినడంతో వెంటిలేటర్ పెట్టాల్సి వస్తుంది. ఈ సమస్యకు ముందుగా మందులు వాడి చూస్తారు. వాటితో నయమైతే పర్వాలేదు. లేకపోతే మాత్రం తప్పనిసరిగా శస్త్రచికిత్స గానీ, ఇలాంటి డివైస్ తో మూసేయడం గానీ చేయాలి. లేకపోతే ప్రాణాపాయం కూడా సంభవిస్తుంది. ఇంతకాలం ఎదభాగానికి ఒక పక్క నుంచి శస్త్రచికిత్స చేసి ఆ రంధ్రాన్ని మూసేసేవారు. కానీ, ఈ కేసులో బాబు అతి తక్కువ బరువు ఉండడం, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉండడంతో శస్త్రచికిత్స చేయడం అంత సురక్షితం కాదని భావించాం. అందుకే అత్యాధునిక పరికరంతో ఆ రంధ్రాన్ని మూసేయాలని నిర్ణయించాం. సర్జరీ చేసే సమయానికి అతడి బరువు కేవలం 600 గ్రాములు మాత్రమే ఉన్నాడు.

1.2 మిల్లీమీటర్లు చుట్టుకొలత ఉన్న పికోలో అనే అత్యాధునిక పరికరాన్ని కాలి నరం ద్వారా లోపలకు పంపి, దాని సాయంతో రంధ్రాన్ని మూసేశాం. ఈ డివైస్ అమర్చి కోలుకున్న శిశువుల్లో దేశంలోనే అతి తక్కువ బరువు గల చిన్నారిగా రికార్డు సృష్టించాడు. దీంతో రంధ్రం పూడుకుపోయి, బాబుకు ఉన్న ఆరోగ్య సమస్యలన్నీ నయమయ్యాయి. ఈ ప్రొసీజర్ తర్వాత ఎన్ఐసీయూలో డాక్టర్ భవానీ దీప్తి, డాక్టర్ సింధు మారు బృందం బాబును కంటికి రెప్పలా కాపాడుకున్నారు. శస్త్రచికిత్స అవసరం లేకుండానే పీడీఏ మూయడానికి ఈ పరికరం గేమ్‌ఛేంజర్ అవుతుంది. బాబుకు ఇక ఎలాంటి సమస్యలు లేకపోవడంతో పాలు కూడా తాగడం మొదలుపెట్టాడు. తర్వాత 2.45 కిలోలకు బరువు పెరగడంతో డిశ్చార్జి చేశాం" అని డాక్టర్ భవనీ దీప్తి మరియు డా.సుదీప్ వర్మ వివరించారు.

# ఉద్యమకారుడు దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు సేవలు మరువలేనివి : వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు 5వ వర్ధంతి సందర్భంగా మూసాపేట్‌లోని గూడ్స్‌షెడ్ రోడ్‌లో వర్ధంతి కార్యక్రమాన్ని అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై సుదర్శన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని హామాలి సంఘం నాయకులకు, కార్యకర్తలకు స్వయంగా వడ్డించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ...మాధవరం సుదర్శన్ రావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారనీ ఆయన చేసిన త్యాగాలను ఈ తరం ఎప్పటికీ మరువదని తెలంగాణ రాష్ట్రం కోసం ఆరాటపడిన ప్రతి కార్యకర్తకు ఆయన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. సుదర్శన్ రావు ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యతని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాధవరం అభిలాష్ రావు, కపిల్ రాజ్, రఘునందన్ నేత, అనిల్ ముదిరాజ్, కల్లేపల్లి లక్ష్మణ్, రామ్మోహన్ రావు, దుర్గ ప్రసాద్ రావు, ప్రశాంత్ రావు,స్థానిక హమాలి సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వంశీ'రామరాజుకు సత్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వంశీ అధినేత వంశీరామరాజును, సినీనటుడు రాజేంద్రప్రసాద్‌ను శ్రీకృష్ణ స్వరరాగ ప్రవంతి సంస్థ త్యాగరాయగానసభలో ఘనంగా సత్కరించింది. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్) హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీసంగీత విభావరిని నిర్వహించారు. వంశీరామరాజు 75వ పుట్టినరోజును పురస్కరించుకుని వంశీకి స్వర్ణ కంకణం బహుకరణ చేసారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషినల్ ప్రెస్టీజియస్ అవార్డును- రాజేంద్రప్రసాద్‌కు బహుకరించారు. లగ్గం-సినిమాలో రాజేంద్రప్రసాద్ నటనకు అభినందనగా ఈ అవార్డును ప్రదానం చేసారు.గాయకుడు వైయస్ రామకృష్ణఆధ్వర్యంలో సినీసంగీత విభావరి మధురంగా సాగింది .డా.తెన్నేటి సుధాదేవి, శైలజసుంకరవల్లి, సుధామయి,వై.సుబ్రహ్మణ్యం, ఎస్.లలిత, మధురవీణ ,పద్మశ్రీలత పాల్గొన్నారు.రే లంగి నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు.

# వావ్...సంగీత రాగాల మధుర సందడి!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వావ్ -మ్యూజిక్ ఆధ్వర్యంలో సంగీత రాగాల మధుర సందడి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పీవీపీ అంజనికుమారి(సూపరింటెండెంట్ ఆఫ్ సీఎస్‌సి కోర్టు )హాజరయ్యారు. 6వ సీజన్ ఈవెంట్‌ను వావ్ మ్యూజిక్ నిర్వహించడాన్ని ఆమె అభినందించారు. సంస్థ అధినేత పీవీ లక్ష్మిని అంజనీ కుమారి అభినందించారు. 12వ సీజన్ పూర్తి చేసుకుని సంస్థ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అంజనీకుమారి ఆకాంక్షించారు. గుర్రపు విజయ్‌కుమార్ విజయచిత్ర ఎడిటర్, వెంకటలక్ష్మి. పీవీ లక్ష్మి,సుబ్బరామన్, రవి, చంద్ర ప్రకాశ్, పద్మ,సిరి, భాగ్యలక్ష్మి, సావిత్రి,జ్యోతి, ఆనంది, జ్యోతి-పాటలను ఆలపించారు. జ్యోతి ట్రాక్స్ అందించారు. గాయకుడు శ్రీను పుట్టినరోజు వేడుకను ఈ సందర్భంగా నిర్వహించారు. పీవీ లక్ష్మి సంస్థ అధినేత మాట్లాడుతూ తమ సంస్థను ఆదరిస్తున్న గాయనీ గాయకులను ,ప్రేక్షకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు చిక్కడపల్లి క్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్‌సెంటర్‌లో ఈవెంట్ జరిగింది!!

# సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో నిర్వహించబోయే సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ భాజపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన సన్నాహక సమావేశంలో కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు టి-బిజెపి హైకమాండ్ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలని కోరారు.. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగుర వేయాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగా డివిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3%ఖ% మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనది అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురాం, భగవంత్ రెడ్డి, రాము, గోపి, వెంకటరమణ, శేఖర్ , రమణమూర్తి, జగదీష్, సీతారాం, సూరి బాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ది పని తక్కువ మోసం ఎక్కువ... కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ కాలనీ 133 బ్లాక్ దగ్గర డ్రైనేజ్ వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు బిజెపి నాయకుల దృష్టికి తీసుకొస్తే పీజేఆర్ బిజెపి నాయకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల మధ్య డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఇండ్ల నుండి వచ్చే డ్రైనేజ్ ఇండ్ల మధ్యనే నిలిచిపోవడం వలన దుర్గంధపు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు అన్నారు. స్థానిక కార్పొరేటర్ కబ్జాలతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలను పట్టించూకోకుండా పని తక్కువ మోసం ఎక్కువ చేస్తున్నారు అన్నారు. కేవలం ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి కాలనీలలో మాత్రమే ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారే తప్ప నిరుపేదలు, సామాన్య ప్రజలు, రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు జీవనం సాగిస్తున్న కాలనీలలో చిన్నచూపు చూస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి ఈ డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. పరిష్కారం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాధికారులను, ప్రజా ప్రతి నిధులను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయ కులు నరేందర్ రెడ్డి, కేశవరావు, బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, సురేష్, జ్యోతి, రాజు, యువత, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ - సికింద్రాబాద్‌లో 300 పడకల ఆధునిక

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో :యూరప్ లోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటిగా ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యంత గౌరవనీయమైన హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు నగర వాసుల కోసం తమ 24 వ హాస్పిటల్ 300 పడకల వైద్య సేవలను సికింద్రాబాద్ కి విస్తరించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హెూమ్ వ్యవహారాల శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, , పోన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి,కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో తమ 24 వ నూతన ఆస్పత్రిని ప్రారంభించడం చాల అభినందనీయం.ప్రజలందరికీ ప్రాథమిక వైద్యం నుంచి అత్యాధునిక చికిత్సల వరకు సమానంగా అందించాలని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లకు అనుగుణంగా నిర్మించిన ఈ యొక్క మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం కలిగిన ఈ హాస్పిటల్ రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ "సాధారణ ప్రజలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్స పొందగలిగే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం. మెడికవర్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేసి, సమాజంలో విశ్వాసాన్ని పెంచుతారని నాకు నమ్మకం ఉంది అని అన్నారు. పోన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ "ప్రజలకు చేరువలో ఉండే ఆసుపత్రులు మాత్రమే నిజమైన ప్రజాసేవ చేస్తాయి. మెడికవర్ ఈ కొత్త భవనం ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి సిద్ధంగా ఉండటం అభినందనీయం. ఇది రోగులలో విశ్వాసం కలిగించే కేంద్రంగా నిలుస్తుంది అని అన్నారు.మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ మాట్లాడుతూ, భారత దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ ని మేము ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ప్రతి సంవత్సరం లక్షలాదిమందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నాము. రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్స్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుంది. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతోమందికి నూతన జీవితాన్ని అందిస్తాయి. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణా తో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నాం అన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ వచ్చిన సందర్బంగా కాప్రా మండలానికి చెందిన 13 మందిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భగా వారికి అభినందనలు తెలిపారు.విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఇలాంటి అవార్డ్‌లు మరెన్నో అందుకోవాలి అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ నర్సింహా , స్కూల్ హెడ్ మాస్టర్ అరుణ కుమారి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడాలో అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు






సీతాఫలమండి, మేజర్ న్యూస్: జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు, సర్కిల్ నెం.29, సికింద్రాబాద్ పరిధిలోని జీహెచ్‌ఎంసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) బృందం చిలకలగూడా పార్క్ సమీపంలో ఉన్న ప్రాంగణ నెం.11-4-322/20/6 వద్ద అనుమతించబడిన ఎస్+2 అంతస్తులపై అక్రమంగా నిర్మించబడిన 3వ, 4వ మరియు 5వ అంతస్తులను మంగళవారం రోజున సీజ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ పావని సమక్షంలో, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏసిపి పావని మాట్లాడుతూ.. జీహెచ్ంఎసి ప్రజలకు తెలియజేయుచున్నది ఏమనగా, ఎలాంటి అ్రకమ నిర్మాణాలు జరిపినా వాటిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి మరియు చట్ట ప్రక్రియ ప్రకారం అవసరమైన చర్యలు అమలు చేయబడతాయి అని తెలిపారు.

## ఐటీ ఉద్యోగులు, విద్యార్థులకు పాస్ పోర్ట్ కేంద్రం ఎంతో ప్రయోజనకరం...

### రాయదుర్గంలో పాస్ పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సుధీర్ బాబు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాయదుర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గౌరవ తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,డాక్టర్ కే జై శ్రీనివాస జాయింట్ సెక్రటరీ ,సిపిఓ,రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లతో కలిసి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుదీర్ బాబు మాట్లాడుతూ నగరం నలువైపులా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు మరింత మెరుగైన సేవలు అందాలంటే మరో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అవసరమని ఆయన వివరించారు. ఏటా దేశవ్యాప్తంగా సగటున కొత్త పాస్‌పోర్ట్ కోసం కోటి మందికి పైగా దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇందులో తెలంగాణ వాటా సుమారు 11 లక్షల వరకు ఉంటుందన్నారు.గతంలో పాస్‌పోర్ట్ కోసం నెలల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం మూడు రోజుల్లోనే పూర్తి చేస్తూ తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న రన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ కొత్త పాస్ పోర్ట్ సేవా కేంద్రం నగర ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి : జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్ పూర్ మీదుగా సుల్తాన్ పూర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వీ. కర్ణన్ ఇంజనీర్లను ఆదేశించారు.
మంగళవారం రెండు నెలల క్రితం ప్రారంభించిన లింగంపల్లి ,అమీన్ పూర్, సుల్తాన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ ఆర్ వి కర్ణన్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి హైవేకు కనెక్ట్ చేస్తే ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందనీ ఎంపీ రఘునందన్ రావు కమిషనర్ ను కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే అధికారులు ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలని సూచించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్ పూర్, సుల్తాన్ పూర్, బొల్లారం ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు కూడా రింగ్ రోడ్ ప్రయాణం మరింత సులభతరం కానుంది.పర్యటనలో కమిషనర్ వెంట శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్ ( ప్రాజెక్ట్స్)భాస్కర్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# అనురాగ్ యూనివర్శిటీ,ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ మధ్య అవగాహన ఒప్పందం



అమీర్ పేట,మేజర్ న్యూస్:అనురాగ్ యూనివర్సిటీ,ప్రముఖ ఫార్మా కంపెనీ అయిన ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.ఈ సహకారంలో భాగంగా,ఎంఎస్ఎన్ ఉద్యోగుల కోసం అనురాగ్ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగం,స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి ఒక ప్రత్యేకమైన బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన అతిథుల స్వాగతంతో ప్రారంభమైంది.అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ హెడ్,కార్యక్రమ కోఆర్డినేటర్ అయిన డాక్టర్ సవితా బెల్వాల్, సెల్ఫ్-డైరెక్టెడ్ టీమ్స్ బ్రిడ్జ్ కోర్సు గురించి వివరించారు.ఈ కోర్సును ఎమ్ ఎస్ ఎన్ ల్యాబ్స్‌తో కలిసి ఉద్యోగుల జ్ఞానం,నైపుణ్యాలు,ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే ధ్యేయంగా రూపొందించారు.ఈ సందర్భంగా డాక్టర్ సవితా బెల్వాల్ మాట్లాడుతూ..”ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్‌తో కుదుర్చుకున్న ఈ అవగాహన ఒప్పందం పరిశ్రమ,విద్యాసంస్థల సహకారానికి ఒక బలమైన ఉదాహరణ.ఈ బ్రిడ్జ్ కోర్సు ద్వారా, మేము శిక్షణ పొందుతున్నవారికి సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు,ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.తద్వారా వారు పరిశ్రమ అవసరాలకు సిద్ధమయ్యేలా,ఆత్మవిశ్వాసంతో ఉండేలా తీర్చిదిద్దుతాం.ఫార్మా రంగంలోని వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి పరిశ్రమ,విద్యాసంస్థలు నిరంతరం ఒకదాని నుంచి మరొకటి నేర్చుకునే నమూనాను సృష్టించడమే మా లక్ష్యం” అని అన్నారు.ఈ విషయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుంది.పరిశ్రమకు సంబంధించిన శిక్షణా మాడ్యూళ్లను రూపొందించడం,లెక్చర్లు,ల్యాబొరేటరీ సెషన్లను నిర్వహించడం,శిక్షణ పొందుతున్నవారి పురోగతిని,మూల్యాంకనాలను పర్యవేక్షించడం వంటివి చేస్తుంది.

## ఆర్‌డబ్ల్యుఈ శోధన ఆరోగ్య నూతన ఆవిష్కరణల సమ్మిట్‌లో 2,800 మంది ప్రతినిధులు 13 దేశాల నుండి 62 మంది నిపుణులు పాల్గొన్న అంతర్జాతీయ వేదిక




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హెల్త్ ఆర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌డబ్ల్యుఈ శోధన ఆరోగ్య నూతన ఆవిష్కరణల సమ్మిట్ మూడు రోజులపాటు వైభవంగా సాగి ఘనంగా ముగిసింది. ఈ సమ్మిట్‌లో 13 దేశాల నుండి 2,800 మందికి పైగా పాల్గొన్నారు. 62 మంది ప్రముఖులు, 42 అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు హాజరై ఆరోగ్యరంగంలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాలు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆరోగ్యం, ఆవిష్కరణలపై లోతైన చర్చలు జరిపారు.

ఈ సమ్మిట్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, కమ్యూనికేషన్లు, చట్టసభ వ్యవహారాల శాఖా మంత్రి డీ. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, “ఆరోగ్యరంగం, జీవవిజ్ఞాన శాస్త్రాలు విప్లవాత్మక మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో ఇలాంటి వేదిక సమయోచితమైంది. అంతర్జాతీయ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన హెల్త్ ఆర్క్ బృందం అభినందనీయం” అని అన్నారు. మాజీ భారత శాశ్వత ప్రతినిధి, ప్రస్తుత కౌటిల్య పబ్లిక్ పాలసీ పాఠశాల డీన్ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఔషధరంగం, జీవవిజ్ఞాన రంగాల అగ్రనేతలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఆయన “ప్రస్తుత భౌగోళిక రాజకీయ క్లిష్ట పరిస్థితులు మరియు వాటి వ్యాపార ప్రభావం” పై మాట్లాడి, ప్రపంచ సమీకరణలు రంగంపై చూపుతున్న అవకాశాలు, సవాళ్లను వివరించారు.

స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర చావోర్నే శాసనసభ మాజీ అధ్యక్షుడు ఆదిత్య యెల్లిపెడ్డి “ప్రపంచ ఆరోగ్య నూతన ఆవిష్కరణల్లో భారత గ్లోబల్ సామర్థ్య కేంద్రాల పాత్ర” పై ప్రసంగించారు.



ఈ సమ్మిట్‌లో ముఖ్య సెషన్ “తరువాతి తరం గ్లోబల్ సామర్థ్య కేంద్రాల కోసం కృత్రిమ మేధస్సు స్పష్టీకరణ” లో ఆరోగ్య, జీవవిజ్ఞాన రంగాల అగ్రనేతలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వలన సామర్థ్య కేంద్రాలు కేవలం కార్యకలాపాలకు పరిమితం కాకుండా పరిశోధన, వైద్య పరీక్షలు, రోగి ఫలితాల్లోనూ ఆవిష్కరణలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. “ఉద్యోగుల సంఖ్య ఆధారంగా ఉండే విధానం నుంచి జ్ఞానం ప్రభావం ఆధారంగా ఉండే వృద్ధి దిశగా స్పష్టమైన మార్పు కనబడుతోంది” అని నిపుణులు అభిప్రాయపడ్డారు.

డాక్టర్ పురవ్ గాంధీ, సుదీప్ కృష్ణ నాయకత్వంలో, జానక్ జోషి, జూలీ క్రోమెన్‌హోక్ సహాధ్యక్షులుగా 25 ప్రత్యేక సమావేశాలు జరిగాయి. వీటిలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాల వినియోగం, నియంత్రణ విధానాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధన, వికేంద్రీకృత వైద్య పరీక్షలు వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి.

నిపుణులు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, వాస్తవ ప్రపంచ సాక్ష్యాల వినియోగం వలన వైద్య పరీక్షలు వేగవంతమవుతున్నాయని, డేటా నాణ్యత మెరుగవుతోందని, రోగి నియామకం సులభతరమవుతోందని చెప్పారు. అయితే డేటా పక్షపాతం, అనుసంధానం లోపాలు, నియంత్రణ విధానాల అనుసరణ వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉందని సూచించారు. మూడు రోజుల చర్చల అనంతరం, భారత్ ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతోందన్న స్పష్టమైన దృశ్యం వెలువడింది. టెక్నాలజీ, డేటా, బహుశాఖ సహకారం ద్వారానే రోగి%-%కేంద్రిత వైద్యం సాధ్యమని ఈ సమ్మిట్ మరోసారి నిరూపించింది.

## మూసినది తీరంలో రజకులకు కేటాయించిన స్థలం ఇతరులకు కేటాయించిన అధికారులమీద చర్యలు తీసుకోవాలి-కార్వాన్ ఎమ్మెల్యే

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూసినదితీరంలో స్థానిక రజకులకు కేటాయించిన 20 గుంటల స్థలాన్ని దేవాదాయ శాఖ కిందిస్థాయి అధికార,సిబ్బంది ఇతరులకు కేటాయించి, అట్టి స్థలంలో అక్రమంగా షెడ్ల నిర్మాణానికి తగిన అనుమతి ఇచ్చిన దేవాదాయ శాఖ అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకుని,ఈ స్థలంమీద పూర్తిస్థాయిలో విచారణ జరిపి,రజకులకు తగిన న్యాయం చేయాలని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం ప్రత్యేకంగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్‌కు తగిన లేఖ రాశారు. కార్వాన్‌కు చెందిన మణికొండ విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్వాన్ ఏమ్మెల్యే స్పందించి, దేవాదాయ శాఖలోనున్న అసిస్టెంట్ కమీషనర్ శేఖర్,అన్నపూర్ణ దేవాలయం ఈ.ఓ. ,సూపర్‌వైజర్‌లుకల్సి అన్నపూర్ణ దేవాలయం పేరిట రూ.10వేల రసీదు ఇచ్చి,20 గుంటల స్థలాన్ని లీజుకు ఇతర వర్గానికి చెందిన ఏడుగురికి కేటాయించి,వారివద్దనుంచి అందినంత లంచాలు దండుకుని, షెడ్ల నిర్మాణానికి దేవాదాయ శాఖ అధికారులు తగిన అనుమతి ఇచ్చారని ఆయన ప్రత్యేకంగా దేవాదాయ శాఖ కమీషనర్‌కు మంగళవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి ఈ స్థలంపై రాష్ట్ర హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, పైగా హైకోర్టు స్టేటస్ కో ను అమలు చేయమని ఆదేశాలు ఉన్నప్పటికి, దేవాదాయ శాఖ అధికారులుమాత్రం ,హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి తమకు నచ్చిన వారికి ఈ స్థలంలో షెడ్లను నిర్మించేందుకు లీజుకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఏమ్మెల్యే ప్రశ్నించారు. దేవాదాయ శాఖ అధికారులుమాత్రం తమ ఇష్టానుసారంగా ఇతర వర్గానికి చెందిన ఏడుగురికి



రజకులకే కేటాయించిన స్థలాన్ని లీజు పేరిట స్థలంలో షెడ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారని,అనుమతి ఇచ్చిన అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకోవాలని, షెడ్లనుకూడ పూర్తిగా తొలగించి,ఫిజికల్ విచారణ జరిపి,అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, దేవాదాయ శాఖ కిందిస్థాయి అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమీషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా దేవాదాయ శాఖ కమీషనర్‌కు రాసిన లేఖను మణికొండ విష్ణు,మణికొండ బాలమ్మ, సి.పి.ఐ. పార్టీ సీనియర్ నాయకుడు వాసం కుమార్, సీమల ఆశోక్,సీమల బాబు, సీమల జ్ఞాని పహిల్వాన్,సీమల ప్రేమ్‌కుమార్,సత్యనారాయణ,శ్యామ్‌లకు అందజేయగా, వారు నేరుగా అబిడ్స్ బొగ్గులకుంటలోని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయంలో ఏమ్మెల్యే రాసిన లేఖను అందజేశారు.

## భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దార్ నగర్ ఈ బ్లాక్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతా ప్రమానాలు పాటించాలని కోరారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. అనంతరం ఆర్‌కె సొసైటీలో జరుగుతున్న పనులను జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్‌తో కలిసి డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షేక్ సుభాన్, షేక్ రఫీ, సలీం, రాము యాదవ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# కస్టమర్ కేర్‌లో శిక్షణ పూర్తి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : స్కిల్ డెవలప్‌మెంట్-కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్సు 3నెలల కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న యువతకు సర్టిఫికేట్స్ కన్వోకేషన్ సెర్మెనీ ప్రదానం చేసారు. గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు.డీడీయూ- జీకేవై, సావిత్రీబాయి పూలే సంక్షేమ సంఘం,సాహితీసిస్టం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.140 మంది యువతులు శిక్షణ పొంది,ఉత్తీర్ణులై సర్టిఫికేట్స్ అందుకున్నారు. బెల్లం మాధవి,శ్రీధర్,భూంరావు-అతిథులుగా హాజరయ్యారు.

## బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్ పూర్‌కు వెళ్లే రహదారిని... పరిశీలించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్...

### పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు,జెడ్ సి హేమంత్ బోడరే,అధికారులు



చందానగర్,మేజర్ న్యూస్ : బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్‌కు రూ.100 కోట్లతో డైరెక్టుగా రోడ్డు కనెక్టివిటీ చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కోరడం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.మంగళవారం బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్ పూర్ కు వెళ్లే రహదారి, నాలా పనులను ఎంపీ రఘునందన్ రావు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, శేరిలింగంపల్లి జెడ్సీ హేమంత్ బోడ?రే, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్ పూర్ వరకు ఉన్న నాలా ఆక్రమణలను తొలగించి, వాటిని పునరుద్ధరించాలని, అందుకు రూ.100 కోట్లు కేటాయించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ను కోరారు. శేరిలింగంపల్లి నుంచి వచ్చే నాలాకు సంబంధించిన బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వద్ద మూడు ఖానాలు మూసుకుపోయాయని, కేవలం ఒకే ఒక్క ఖానా ద్వారా మురుగునీరు ప్రవహిస్తుందని తెలిపారు. బీహెచ్‌ఈఎల్ నుంచి సుల్తాన్ పూర్ డివైస్ వరకు నాలా అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయించి 100 రోజుల్లో పనులు పూర్తి చేయాలని అన్నారు. మిగతా అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని ఎంపీ రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డీసీ శశిరేఖ, ఏసీపీ నాగిరెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### - కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు బాబా ఫసియుద్దీన్ పిలుపు



బోరబండ..మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు అభ్యర్థి గెలుపే ధ్యేయంగా మనమందరం కృషి చేయాల్సిన అవసరముందని రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు, స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని బంజారనగర్‌లో గల కొమరం భీం కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన బూత్ స్థాయి సమావేశంలో మువ్వా విజయ్ బాబుతో కలిసి బాబా ఫసియుద్దీన్ పార్టీ శ్రేణులకు మార్గనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ పాద యాత్ర సమయంలో అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీల హామీలు నెరవేర్చడం అలాగే రాష్ట్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉంది. రానున్న రోజులలో అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి. ఈ విషయాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతీ వక్కరు కృషి చేయాలని బూత్ స్థాయి నాయకులకు సూచించారు. బాబా మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో మాటలు చూశాము కాని నేడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుంది. కులమతాలతీతంగా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా అలాగే రాష్ట్ర అభివృద్ధి మేరకు పాలన అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని గుర్తు చేస్తు రానున్న ఎన్నికల్లో బోరబండ ప్రజలు హస్తం పార్టీ గెలుపే కాదు అధిక శాతం మెజార్టీ తీసుకరావడానికి సిద్ధంగా ఉండాలని నేతలకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు అశోక్, నేతలు కాసుల మహేష్ గౌడ్, వెంకటేష్ , సత్తార్, సుధాకర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, యాదగిరి, దేవేందర్, వైజయంతి, మహేశ్వరి, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.